
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
09 మార్చి 2026
పేజీలు : 8



## ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ ఇంటర్నేషనల్ దినోత్సవ వేడుకలు

### తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పి.కిషన్



**కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనంసాక్షి) :**
ఐఎంఎ కరీంనగర్, ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్ట్రెట్రిక్, గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా శాఖల ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా కరీంనగర్ ఐఎంఏ హాల్‌లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. పి. కిషన్ మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో మహిళలు ప్రతీ రంగంలో ముందంజలో నిలుస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర స్థాపక అధ్యక్షులు కె.శ్యాం సుందర్ మాట్లాడుతూ... చరిత్రలో మహిళా పాలకుల ప్రభావం ఎంతో గొప్పదని వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు డా. ఆకుల శైలజ మాట్లాడుతూ... మహిళా సాధికారత ప్రాముఖ్యతను, సమాజ అభివృద్ధిలో మహిళల గొప్ప పాత్రను వివరించారు. ఒక ఇంట్లో మహిళ ఉంటే ఆ ఇల్లు దేవాలయంగా మారుతుందని ఆమె వ్యాఖ్యానించారు. జాతీయ ఐఎంఏ మాజీ ఉపాధ్యక్షురాలు కస్తూరి ప్రమీల మాట్లాడుతూ... మహిళలు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. కరీంనగర్ ఐఎంఏ మాజీ అధ్యక్షురాలు సిహెచ్. శ్రీలత మాట్లాడుతూ... ప్రతీ రోజు మహిళా దినోత్సవమేనని, మహిళల లేని ప్రపంచం లేదని తెలిపారు. ఐఎంఏ కరీంనగర్ కార్యదర్శి డా. ఎన్. మహేష్ బాబు మాట్లాడుతూ... మహిళల సహకారం లేకుండా పురుషులు ఇంట్లో గానీ బయట గానీ ఎలాంటి విజయాన్ని సాధించలేరని పేర్కొన్నారు. ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా. రామ్‌కిరణ్ మాట్లాడుతూ... మహిళలు కుటుంబం, సమాజం కోసం తమ జీవితాన్ని అంకితం చేస్తూ అనేక త్యాగాలు చేస్తున్నారని వివరించారు. ఐఎంఏ జోనల్ వైస్ ప్రెసిడెంట్ డా. ఎం.ఎల్.ఎన్. రెడ్డి మాట్లాడుతూ కుటుంబాన్ని నిర్వహించడంలోనే కాకుండా తమ వృత్తి జీవితంలో మహిళలు చూపిస్తున్న సామర్థ్యం, శక్తి ఎంతో గొప్పదని తెలిపారు. ఐఎంఏ ఖజాంచీ డా. నీలిమ మాట్లాడుతూ... మహిళలు ఎదుర్కొనే కష్టాలను, సమాజంలో వారు ఎదుర్కొనే సవాళ్లను ప్రతిబింబించే కవితను వినిపించారు. ఫోగ్సి కరీంనగర్ అధ్యక్షురాలు డా. పద్మలత మాట్లాడుతూ... మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించగా, డా. కె. గీతా రెడ్డి మహిళా దినోత్సవ చరిత్రను, దాని ఉద్దేశాన్ని వివరించారు. ఫోగ్సి కరీంనగర్ కార్యదర్శి డా. స్రావంతి ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరి మహిళలకు అభినందనలు తెలియజేస్తూ, ఈ వేడుకల్లో భాగస్వామ్యం కావడం ఫోగ్సికి గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం చైర్‌పర్సన్ డా. బంగారి రజిని ప్రియదర్శిని, రజిని ఫర్టిలైటీ సెంటర్ స్థాపకురాలిగా తన ప్రయాణాన్ని పంచుకుంటూ మహిళలకు ప్రేరణనిచ్చారని తెలిపారు. సీనియర్ గైనకాలజిస్ట్ డా. ఝాన్సీ సన్మానం పొందిన అందరు మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతూ, తాను జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను అధిగమిస్తూ సాధించిన విజయ గాథను పంచుకుని అందరికీ ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా గృహిణులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ఆర్కిటెక్టులు వంటి పలువురు మహిళలను ఆహ్వానించి సన్మానించారు. అదేవిధంగా సేవా కార్యక్రమంగా వీరభరా?మేంద్ర ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు కిరాణా సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ప్రాప్స్‌తో నిర్వహించిన ర్యాంప్ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు డా. అకుల శైలజ, ఫోగ్సి కరీంనగర్ ప్రతినిధులు కలిసి కరీంనగర్‌లో మహిళా సాధికారత కోసం తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మహిళల శక్తి, ధైర్యం, సమాజంలో వారి విశేష సేవలను గౌరవిస్తూ విజయవంతంగా ముగిసింది.



## మహిళా లేనిదే సృష్టి లేదు

- మహిళా సోదరిమణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..
- శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ తో కలిసి ఆయన సతీమణి మనాలి ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆదివారం మహిళా సోదరిమణులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రామగుండం నియోజకవర్గ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ తెలిపారు.

### తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నాం

తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా అంబటి జోజి రెడ్డి కొనసాగుతారు

9లో

## డిజిటల్ బాటలో విద్యుత్ శాఖ

### ఇక వేగంగా సమస్యల పరిష్కారం



**కరీంనగర్ టౌన్ మార్చి 8 (జనంసాక్షి)**
జిఐఎస్ అసెట్ మ్యాపింగ్ అండ్ ట్రాకింగ్ ప్రక్రియలో భాగంగా అన్ని 33 కేవీ లైన్లలోని 90 ఫీడర్ల పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. అదేవిధంగా 11 కేవీ లైన్లలోని 317 ఫీడర్లకు యూనిక్ పోల్ నెంబర్ పెయింటింగ్ చేపట్టామని కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ . చెప్పారు.ఈ ప్రక్రియ ద్వారా పోల్‌ల వారీగా పెట్రోలింగ్ నిర్వహించడం సులభమవుతుందని, అలాగే నిర్వహణ పనులను కూడా సమర్థవంతంగా ట్రాక్ చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో జరిగిన విద్యుత్ అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు వంటి వివరాలను కూడా సులభంగా ట్రాక్ చేసుకునే సౌలభ్యం ఉంటుందని తెలిపారు.ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే ఆ పోల్ నెంబర్ ఆధారంగా వెంటనే ఆ ప్రాంతం యొక్క లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని, అక్కడికి త్వరగా చేరుకొని సమస్యను త్వరితగతిన పరిష్కరించవచ్చని అన్నారు.ఈ వ్యవస్థ ద్వారా రియల్ టైమ్‌లో కచ్చితమైన సమాచారం పొందే అవకాశం ఉండడంతో పాటు వేగవంతంగా చర్యలు చేపట్టవచ్చని, ఫీడర్ల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించి త్వరితగతిన స్పందించడం ద్వారా విద్యుత్ అంతరాయాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలను సన్మానించిన హుజురాబాద్ ఏసిపి మాధవి



**వీణవంక మార్చ్ 8 (జనంసాక్షి) :**
వీణవంక అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ సబ్ సబ్ డివిజనల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో హుజురాబాద్ ఏసిపి మాధవి పర్యవేక్షణలో సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ హుజురాబాద్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు.వీణవంక మండలానికి చెందిన వివిధ గ్రామాలలో మహిళా సర్పంచులు,ఉప సర్పంచ్ లు వివిధ రంగాలలో కృషి చేసిన మహిళలను ఘనంగా సన్మానించినారు. అనంతరం ఏసీపీ మాధవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, సమాజంలో తమ పాత్ర ఎంతో గొప్పదని,అన్ని రంగాలలో ముందుకు నడువాలని,కుటుంబాన్ని చూసుకుంటునే జీవితాన్ని కొనసాగించాలని సూచించినారు.ఈ కార్యక్రమానికి హాజరైన గోనెల సమ్మన్న ముదిరాజ్ కవి,గాయకులు దరిపెల్లి మురళి (సింగర్),పొట్టాల శివకుమార్ (సింగర్) తమ పాటలతో మహిళలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ,వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, హుజురాబాద్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది,మహిళా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు 21.04 కోట్ల ఆర్థిక సంఘం నిధులు విడుదల

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 08(జనంసాక్షి) :**
జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీలకు 21 కోట్ల నాలుగు లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఉన్న 13 గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు 2023-24, 2024-25 సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు 13 జనవరి 2026, 17 ఫిబ్రవరి 2026, 26 ఫిబ్రవరి 2026 తేదీలలో మూడు విడతల్లో మొత్తం ఇప్పటి వరకు దాదాపు 21 కోట్ల 4 లక్షల రూపాయలు విడుదల కావడం జరిగిందని, ఇందులో అన్ టైడ్ గ్రాంట్ 5 కోట్ల 73 లక్షలు, టైడ్ గ్రాండ్ 15 కోట్ల 31 లక్షలు ఉన్నాయని తెలిపారు.అన్ టైడ్ గ్రాంట్ నిధులతో సంబంధిత కరెంట్ బిల్లుల చెల్లింపు, జీతాల చెల్లింపు, ఇతర కార్యాలయ ఖర్చులు ఉంటాయని, టైడ్ గ్రాంట్ నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్ మార్చి 7 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలము గూడెం గ్రామములో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలను అన్నపూర్ణ ఫౌండేషన్ నిర్వాహకులు కుర్ర సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ ఫౌండేషన్ అధినేత సావిత్రి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితం అయిన ఇప్పుడు అన్ని రంగాల్లో విద్య,ఉద్యోగం,రాజకీయ రంగాల్లో ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ ఛైర్మన్ జిందం కళను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ తాటిపెల్లి శంకర్, గూడూరు సర్పంచ్ సునీత, ఉపసర్పంచ్ భవిత, నవీన్, వివిధ గ్రామాల మహిళలు ,పాల్గొన్నారు.

## కల్వచర్లలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు



**రామగిరి జనం సాక్షి:01**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గారు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్ర మహిళా అధికారి కూడా హాజరై మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి అభివృద్ధి సమాజ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# తహశీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన

## ప్రణాళిక కార్యక్రమ చర్యలు



**ముత్తారం మార్చి 08(జనంసాక్షి),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6వ తేదీ నుంచి ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు నిర్వహించనున్న కార్యక్రమంలో భాగంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష ఆదేశాల మేరకు ఆదివారం ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో 99రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత రికార్డుల సక్రమ నిర్వహణ కార్యాలయ ఆవరణంలోని చెత్త చేదారం సేకరణ తోపాటు పిచ్చి మొక్కలను తొలగించి తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నామా పూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు ప్యాడ్ పెన్నులు పంపిణీ



**ముస్తాబాద్ మార్చి 8 (జనం సాక్షి)**పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు చిరుకానుక , గిఫ్ట్ ఏస్మైల్ ద్వారా విద్యార్థులకు ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ముందుగా టెన్త్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ శాఖ గ్రామ అధ్యక్షులు తాడేపు అనిల్ ఉపాధ్యక్షులు ఆకారం బాలచంద్రు ము చిప్పలపల్లి సర్పంచ్ మాచేటి లక్ష్మణ్ మాజీ సర్పంచ్ తాడేపూ ఎల్లం మాజీ ఎం ఏఎంసీ వైస్ చైర్మన్ కోమటి రాజమల్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## లక్కారంలో మహిళలకు సన్మానం చేసిన సర్పంచ్ అత్తే



**ముత్తారం మార్చి 08(జనంసాక్షి)**పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని,ఆదివారం గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారులను మహిళా వార్డు సభ్యులకు,గ్రామపంచాయతీ మహిళా కార్మికులను సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి దిలీప్ తో కలసి శాలువలతో ఘనంగా సత్కరించి కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలతో పాటు సమాజ సేవలోనూ మహిళలు ముఖ్య భూమిక పోషిస్తున్నారని కొనియాడారు. మహిళల కృషి వల్లే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని,మహిళా సాధికారతతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమని,వారి సేవలను గుర్తించి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి, సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి. అందుకు అనుగుణంగా ప్రభుత్వం అనేక పథకాలు అమలోకి తీసుకొని రావాలని అయన తెలిపారు. మహిళల కృషి, త్యాగాలను స్మరించుకుంటూ,వారిలో స్ఫూర్తిని నింపేలా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మహిళా వార్డు సభ్యుల తమ అభిప్రాయాలను, సూచనలను గ్రామసభలో తెలియజేశారు. గ్రామపంచాయతీ మహిళ కార్మికులకు ఏదైనా సమస్యలు ఉంటే నిర్భయంగా తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనవేన స్వప్న,దొరి కోమలత,చిలువేరి నరేష్,అగ్గిమల్ల కొమురయ్య,జిపివో శారద,ఐకేపి సిఏలు లలిత,స్రవంతి,అంగన్వాడీ టీచర్ రమా,తోపాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు హెచ్పివి వాక్సినేషన్ ప్రారంభం




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 8 (జనంసాక్షి )**వేములవాడ ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం బాలికలకు ఉచిత హెచ్పివి వాక్సినేషన్ ప్రారంభ కార్యక్రమం ఏర్పాటు చేయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల బాలికలకు ముందస్తుగా హెచ్పివి వాక్సినేషన్ టీకాలను పంపిణీ చేయడం జరుగుతుందని,గతంలో ఏదైనా వ్యాధి వస్తే టీకాలు వేసే వారన్నారు. నేడు ముందస్తుగా ప్రభుత్వం తరపున టీకాలు వేయడంజరుగుతు ందన్నారు. వాచ్పివి వాక్సినేషన్ ద్వారా గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 14 సంవత్సరాల బాలికలకు వ్యాక్సినేషన్ ఇవ్వబడుతుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏరియా హాస్పిటల్ వేములవాడ, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో టీకాలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలో 3773 మంది అర్హులకు వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 99 రోజుల ప్రణాళికను తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు .రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజా ఆరోగ్యం,పరిసరాల పరిశుభ్రత, మహిళల సాధికారికత వంటి పలు కార్యక్రమాల్ని చేపట్టడం జరుగుతుందని,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు సుమారు రూ 20 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రజిత ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ రవీందర్, డా పెంచలయ్య,ఆసుపత్రి వైద్యులు,మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్,కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# గుండ్లపల్లిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళల సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం

### మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

### సర్పంచ్ చింతల ఉమారాణి



**గన్నేరువరం, మార్చి 08 (జనంసాక్షి):**మహిళల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సర్పంచ్ చింతల ఉమారాణి అన్నారు. గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. మహిళలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తనతో నేరుగా చర్చించవచ్చని కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి హాజరై మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు గుర్రం స్పందన, నిర్మాణ పనుల ప్రారంభం..గ్రామ మౌలిక సదుపాయాల మెరుగుదలే లక్ష్యంగా, గుండ్లపల్లి ఎక్స్ రోడ్డులో నూతన సి.సి. రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ అధికారుల సమక్షంలో ప్రారంభించారు. తీరిన తాగునీటి సమస్య (బోర్ మరమ్మతు)చాలా కాలంగా నిరుపయోగంగా ఉన్న బోరుకు అత్యవసర మరమ్మతులు చేయించి, మళ్లీ నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నాము. దీనివల్ల గ్రామ ప్రజల నీటి కష్టాలకు విముక్తి లభించింది. స్వచ్ఛ గ్రామంగా గుండ్లపల్లి ఎక్స్ రోడ్డుపరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 'తడి చెత్త – పొడి చెత్త' వేరు గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ ఉమారాణి, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల పరుశురాం, ఎర్రోళ్ల రాజయ్య, జమిల్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**ముత్తారం మార్చి 08(జనంసాక్షి)** ముత్తారం మండ సంక్షేమ అభివృద్ధికి భారీగా నిధుల మంజూరు పట్ల తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు మండల కాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ముత్తారం మండల కేంద్రంలో అడవిశ్రీరాంపూర్ చౌరస్తాలో మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బియ్యాని శివకుమార్ మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ..మండలానికి ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద కోటి పది లక్షల రూపాయలు (?1.10 అతీ) మంజూరు చేయించి పల్లెల ప్రగతికి మంత్రి పెద్దపీట వేశారని కొనియాడారు. రైతుల సంక్షేమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని.ఈ నిధులు మండల రూపురేఖలను మారుస్తాయని హర్షం వ్యక్తం చేశారు.మారుమూల గ్రామాలకు కూడా నిధులు అందేలా చూడటమేఈ నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, కేశన్ పల్లి సర్పంచ్ పేగుడ తిరుమల కుమార్,పారుపల్లి సర్పంచ్ చొప్పరి సంపత్, ధర్యాపూర్ సర్పంచ్ రాపల్లి రాజయ్య,అడవి శ్రీరాంపూర్ సర్పంచ్ కొట్టే అన్నపూర్ణ ఉపేందర్,హరిపురం సర్పంచ్ మెనీగాని సమత తిరుపతి,జిల్లెల్ల పల్లె సర్పంచ్ గడ్డం రాజేశం,ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, ముత్తారం బిసి గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల రమేష్,ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి,వార్డు సభ్యుడు కుక్కల చంద్రమౌళి,మాజీ సర్పంచులు రాపల్లి రామన్న తాటిపాముల వకుళారాణి శంకర్,అల్లం సంపత్,కేవి చారి,చిందం సదానందం, నూనేటి కృష్ణ,రాజ్ మహమ్మద్,హుస్సేన్,అబ్బాస్,అజిత్,లక్కం రాజు,అనుము ప్రశాంత్,యువజన కాంగ్రెస్ ముత్తారం గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గుడి రాకేష్,కుక్కల లక్ష్మణ్,మేదరి నవీన్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు సరైన వసతులు కల్పించాలి



**సిరిసిల్ల టౌన్ మార్చి 8 (జనం సాక్షి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల మున్సిపల్ వద్దనున్న లేబర్ అడ్డా వద్ద సి,ఐ,టి, యు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా కార్మికులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సి,ఐ, టి,యు రాష్ట్ర కమిటీ సభ్యులు గీస బిక్షపతి మాట్లాడుతూ లేబర్ అడ్డా వద్ద మహిళా కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి వెంటనే షెడ్లు మూత్రశాలల ను ఏర్పాటు చేయించి, అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మిట్టపల్లి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి ఎగుమంటి ఎల్లారెడ్డి, మూషంశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**బోధన్, మార్చి 8 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం, మండలంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని పెగడాపల్లి గ్రామ సర్పంచు మద్ది రచన సుదర్శన్ ఆధ్వర్యంలో మహిళా వార్డు మెంబర్లతో పాటు గ్రామంలోని మహిళలతో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కేకు కట్ చేయడంతో పాటు సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మద్ది సుదర్శన్, మంద నాగరాజు, పోతారెడ్డి పాల్గొన్నారు. అలాగే బోధన్ పట్టణంలోని పోలీసు కార్యాలయంలో మహిళా కానిస్టేబుళ్లను పట్టణ సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎస్సై హబీబ్, ఆదర్శ మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించడం మాజీ ఎమ్మెల్యే



**ముత్తారం మార్చి 08(జనంసాక్షి)** పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ వెంకట లక్ష్మి గార్డెన్లో ఉప్పు నరేష్ -మానస వివాహ వేడుకకు ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరై, వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ముత్తారం మండల కేంద్ర౯ంలోని కాసార్ల గడ్డ గ్రామానికి చెందిన అల్లం లింగయ్య కుమార్తె స్రవంతి-రాంబాబు దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అయన వెంట ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్,సల్ల సమ్మయ్య,ఉప్పుచుంచు తోపాటు తదితరులు ఉన్నారు

## మహిళా పోలీసులకు సన్మానం



**ముస్తాబాద్ మార్చి 8 (జనం సాక్షి)** అంతర్జా తీయ మహిళా దినోత్స వం సందర్భంగా ముస్తా బాద్ పోలీస్ స్టేషన్లో పనిచే స్తున్న కానిస్టేబుళ్లు సపూర్వ ను ఎస్సై గణేష్ సిబ్బంది మహిళా పోలీసులను శాలు వాలతో సన్మానించినారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళా అధికారులు తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను సాధించేం దుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ విధులు, రైటర్, సైబర్ వారియర్స్ మరియు పాఠశాలలో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమాలు ముఖ్యమైన బందోబస్తు బాధ్యతలను మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహహింస, వైవాహిక వివాదాల వంటి కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సిలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపినారు. ఎస్ ఐ అబ్దుల్ ఘని, హెడ్ కానిస్టే బుల్ భూమయ్య, హోంగార్డ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక



**మల్లాపూర్, మర్చి08(జనంసాక్షి)** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా మూడవ రోజు మేజర్ గ్రామ పంచాయతీ పరిసరాల్లో గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త గురించి గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,కార్యదర్శి గూరుడు శ్రీనివాస్,ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, వార్డు సభ్యులు కొంపెల్లి రాకేష్ అరికుప్పల రాజం,శనిగారపు నరేష్, కదుర్క లక్ష్మి, ఏనుగు లక్ష్మి, ఆశా కార్యకర్తలు,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ 8వ వార్డ్ లో తడి-పొడి చెత్త అవగాహన కార్యక్రమం



**జనం సాక్షి రాయికల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) చిరంజీవి అల్లీపూర్ గ్రామంలో 8వ వార్డులో ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి, ప్రజలకు పొడి చెత్త మరియు తడి చెత్త వేరు చేయడంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఇంటి వద్దే చెత్తను వేరు చేయడం వల్ల గ్రామ పారిశుధ్యం మెరుగుపడుతుందని, వ్యాధులు దరిచేరవని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌతమి వెంకటేష్, ఇన్చార్జ్ గ్రామ కార్యదర్శి శ్రీహరి, 8వ వార్డు సభ్యులు అనుమల్ల రాజ్ కుమార్, కారోబార్ రాజేందర్ ఆశా వర్కర్ కవిత, గ్రామస్థులు అనుమల్ల మల్లేశం, పొట్టవత్తిని నాగభూషణం మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామివార్ల రథోత్సవం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 8( జనంసాక్షి)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శివ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా అదివారం సాయంత్రం స్వామివార్ల రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయంలో శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి,శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి వారి ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీ సేవలు ద్వారా తీసుకువచ్చి రథలపై ప్రతిష్టించారు.ఆలయం నుండి శ్రీవేణుగోపాల స్వామి అలయం వరకు పట్టణ పుర వీధుల్లో భక్తులకు స్వామి వార్లు దర్శనమిచారు.మహిళలు మంగళ హారతులతో స్వామి వార్లకు స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళ మధ్య భక్తులు నృత్యాలు చేసుకుంటూ స్వామివారి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి,డిఎస్పీ శ్రీనివాస్,లు ఏఈఓలు,ఆలయ సిబ్బంది,మున్సిపల్ చేర్మెన్ పుల్కమ్ రాజు, కౌన్సిలర్లు, భక్తులు పాల్గొన్నారు. రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేములవాడ పట్టణ,రూరల్ సీఐలు విరప్రసాద్,శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## గంగారంలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

**వీణవంక మార్చి 8 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని గంగారం గ్రామంలో ఆదివారం శ్రీ సీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వెంకటరమణాచార్యులు,చెరుకుపల్లి నిఖిల్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుండి ప్రతిష్టాపన ఉత్సవాలు ప్రారంభంకాగా 8వ తేదీన ఆదివారం రోజున సీతారామ చంద్రస్వామి ఆలయ శిఖర,ధ్వజస్తంభ యంత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. వేలాదిమంది భక్తులు వీక్షిస్తుండగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారు కొలువు దీరారు.ఆలయ కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ పింగిలి కోమాల్ రెడ్డి,ప్రధానకార్యదర్శి కాసం రాజిరెడ్డి ల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా గ్రామానికి చెందిన నల్ల అంజిరెడ్డి-లక్ష్మి,రవీందర్ రెడ్డి- సరిత దంపతులు 10 లక్షలతో విగ్రహదాతలుగా వ్యవహరించగా ఆలయకమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా వేలాదిమంది భక్తులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య,ఉపసర్పంచ్ హరీష్, వార్డు సభ్యులు కనకం అనిల్,మాజీ సర్పంచ్ పుల్లూరి కుమార్,మాజీ ఎంపీటీసీ కాసం వీరారెడ్డి,దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు సంపత్ రెడ్డి, కోశాధికారి కుమారస్వామి, సహాయకార్యదర్శి పుల్లూరి కుమార్, సలహాదారులు ,కార్యవర్గ సభ్యులు, నరహరి తిరుపతిరెడ్డి,గ్రామ పెద్దలు,మహిళలు,పురుషులు తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు సమస్య పరిష్కరించాం.. ఏఈ ఆంజనేయులు



**గన్నేరువరం, మార్చి 08 (జనంసాక్షి):**గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ సబ్ స్టేషన్ లో ఏర్పడిన ఎర్తింగ్ ప్రాబ్లం మూలంగా గత రెండు రోజులుగా కరెంటు సమస్యలు తలెత్తగా సమస్యను పరిష్కరించినట్టు ఏఈ ఆంజనేయులు మీడియాకు తెలిపారు. ఆదివారం స్థానిక సబ్ స్టేషన్ లో మీడియాతో మాట్లాడుతూ సబ్ స్టేషన్ లో తలెత్తిన ఎర్తింగ్ ఓవర్ లోడ్ సమస్య లను నూతనంగా ఎర్తింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు, అదనంగా ఉన్న లోడ్ ను రేణికుంట సబ్ స్టేషన్ కు తోటపల్లి సబ్ స్టేషన్ కు అనుసంధానం చేసి ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఇకనుండి ఏ విధమైన కరెంటు కోతలు లేకుండా గునుకుల కొండాపూర్, చీమలకుంటపల్లి గ్రామాలకు కరెంటు సరఫరా అందించనున్నాము అని తెలిపారు. రైతులు గ్రామాల ప్రజలు విద్యుత్ ను పొదుపు గా వాడుకోవాలని సూచించారు.

## సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న

### బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**బోధన్, మార్చి 8 ( జనంసాక్షి ) :** సంత్ శ్రీ సేవాలాల్ 288 జయంతిని పురస్క రించుకొని ఆదివారం రుద్ర వెంచర్ పక్కన నిర్వహించిన వేడుకలలో బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు వారి అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తుందన్నారు. శాంతియుత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ ముందుండాలని బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ మహిళలతో బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్టెప్పులేసి ఉత్తేజాన్ని నింపారు.

## పంచాయితీలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని

### ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుకు వినతి

### బీజేపీ నాయకుల పెత్తనంపై ప్రత్యేక ఫిర్యాదు



**ఎడపల్లి, మార్చి 8 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మేజర్ గ్రామ పంచాయితీలో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయంలో బిజెపి నాయకుల పెత్తనంపై ఆదివారం కాంగ్రెస్ నాయకులు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి సమస్యను వివరించారు. ఇటీవల గ్రామంలో జరుగుతున్న సంఘటనలను ఆయన దృష్టికి తీసుకొని రావడంతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ఎడపల్లి గ్రామ పంచాయతీలో మాత్రం బిజెపి నాయకులు గ్రామ పంచాయతీలోనే తిష్ట వేయడంతో పాటు అధికారిక కార్యక్రమాలలో సైతం పాల్గొంటున్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా పంచాయితీకి ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ అభివృద్ధి పనులలో సైతం జోక్యం చేసుకోవడంను నిరోధించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. గ్రామ పంచాయతీలో బోర్లు, సీసీ డ్రైనేజీలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మస్తాన్, నవీన్, గోపి, పురం శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్ఐ. డబ్ల్యూ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**కరీంనగర్ టౌన్ మార్చి 8 ( జనం సాక్షి )** కరీంనగర్ నగరం లో బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య జెండాను గూడెం లక్ష్మి ఎగురవేశారు.మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు,చట్టాలు పాలకులు అమలు చేయాలని,మహిళలలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పాలక ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు మహిళల్లో ధైర్యాన్ని మన్నింపాలని, మహిళలకు కల్పించిన రిజర్వేషన్ల ను అమలు చేయాలని,రాజకీయ, సామాజిక,ఆర్థిక రంగాలలో వారికి ప్రాధాన్యత కల్పించి మహిళల్లో మనోధైర్యాన్ని నింపాలన్నారు.మహిళలు అధికారిక పదవుల్లో ఉన్నప్పటికీ పురుషుల పెత్తనం కొనసాగుతుందని దాన్ని నియంత్రించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు సమాజంలో నేటికి మహిళలపై అత్యాచారాలు,హత్యలు జరుగుతున్నా యని, వాటిని నియంత్రించడానికి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు వేగవంతం అవుతున్న తరుణంలో మహిళలు వాటిని అవగాహన చేసుకుని ముందుకు వెళ్లాలని,ఇంతటి పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో కూడా వరకట్న వేధింపులు జరగడం దారుణమని, అత్యాచారాలకు గానీ, వేధింపులకు గానీ ఎవరైనా పాల్పడితే మహిళలు ధైర్యంగా ప్రతిఘటించాలని లక్ష్మి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ( ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు) జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కొట్టే అంజలి,కార్యవర్గ సభ్యురాలు నక్క కేతవ్వ, జిల్లా,నగర నాయకురాళ్లు కసిరెడ్డి లతశ్రీ,ఎలిశెట్టి భారతి, శ్రీలత,గుమ్మడి సుజాత, తుమ్మ సుమ, మున్నీ,రజిత,శారద,గోపు విజయ,వినోద తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**సిరిసిల్ల టౌన్ మార్చి 8 (జనం సాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 6వవార్డులో కౌన్సిలర్ దూడం రజని శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. వాడవాడలో ప్లెక్సీ తో ర్యాలీ తీసి వార్డు ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు ప్రజలు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి,ఆర్,ఎస్ నాయకులు తాటి వెంకన్న, తాటి పద్మ, బూట్ల మోహన్, ఉట్నాల పద్మ,దేవదాస్, ఆర్,పి, లు గడ్డం లత, కట్ల పద్మ మునిసిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

### సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు

**గన్నేరువరం, మర్చి 08 (జనంసాక్షి):**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మూడో రోజు గన్నేరువరం మండల కేంద్రంలోని 8,9 వార్డులో పరిశుభ్రత కార్యక్రమం సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కాలనీలో మహిళలతో ప్రజా ప్రతినిధులు పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామ పరిశుభ్రత, అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి. అని సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు అన్నారు. మహిళలకు తడి చెత్త పొడి చెత్త గురించి కార్యదర్శి వెంకట్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మచ్చ సాయి కృష్ణ, మంగరపు లక్ష్మి,నాయకులు టేకు అనిల్, దుర్మట్ల కిట్టు, బొడ్డు శ్రీనివాస్, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ దేశరాజు శివ సాయి, కారోబార్ మాధవ రావు, మహిళా సంఘం సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో చిరంజీవి



**జనం సాక్షి రాయికల్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, అల్లిపూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఎంపీడీవో చిరంజీవి 8వ వార్డులో ఆకస్మిక తనిఖీ చేసి, తడి–పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో తడి–పొడి చెత్త సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన వంటి పనులు చేపట్టాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంభారీ గౌతమి వెంకటేష్,వార్డు మెంబర్ రాజ్ కుమార్ గ్రామ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడవాళ్లు వంటింటి కుందేల్లు కాకుండా అన్ని రంగాల్లో రాణించాలి-- మున్సిపల్ చైర్ పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 8 (జనం సాక్షి)**చర్చి లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగాకామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ చర్చి లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కి చర్చి ఫాదర్ జోసఫ్ కీశోర్ మరియు శ్రీలత కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసారు.అనంతరం చర్చి ఫాదర్ ప్రత్యేక ప్రార్ధనలతో చైర్ పర్సన్ కీ ఆశీర్వాదాలు అందచేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలందరూ అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని,గతంలో లాగ వంటింటి కుందేల్లా కాకుండా అంతరిక్షంలో కొన్ని నెలలు గడిపిన ధీర వనిత సునీత విలియమ్స్ లాగ, రాష్ట్రపతి గా ఉంటూ యుద్ధ విమాణాల్లో ప్రయాణం చేసిన ధైర్యశాలి ద్రౌపది ముర్మ్ లాగా వున్నారని అన్నారు.దేశాన్ని పాలించిన ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో కూడా మహిళలు రాణించాలని కోరారు.అదే విధంగా ప్రస్తుత సమాజంలో ఆడవాళ్లపై జరుగుతున్న అన్యాయాలపై కూడా గలమెత్తి పోరాటం చేయాలని,సమాజంలో ప్రతీ ఒక్కరు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని తమ కాళ్లపై తాము నిలబడగలమని నిరూపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చి ఫాదర్ మహిపాల్,రోతర్ దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా మెగా హెల్త్ క్యాంపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 8 (జనం సాక్షి)**మహిళా పోలీసుల సంక్షేమమే ధ్యేయం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్106 మంది మహిళా సిబ్బందికి అత్యాధునిక వైద్య పరీక్షలు ఉచిత మందుల పంపిణీ చేశారు.మీరు అబలలు కాదు. సకల శక్తులు కలిగిన సబలలు అని ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, అన్నారు.సిబ్బంది సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేక సంకల్పంతో మహిళా పోలీసులకు మెగా హెల్త్ క్యాంప్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని మహిళా అధికారులు, మహిళా సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ప్రత్యేక సంకల్పంతో ఆదివారం భారీ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా శక్తిని గౌరవిస్తూ, విధి నిర్వహణలో నిరంతరం శ్రమించే వారికి నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రి మరియు శ్రీ మెడికేర్ ఆసుపత్రి నిపుణులైన డాక్టర్ల సహకారంతో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో సుమారు 106 మంది మహిళా సిబ్బందికి అత్యాధునిక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో నిపుణులైన కార్డియాలజిస్ట్, గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్ మరియు నేత్ర వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించారు. బి.పి, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ ,2ఆ ఎకో, బి.ఎం.డి మరియు డిజిటల్ ఎక్సరే వంటి కీలక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకరించిన డా. సంతోష్ , డా. దినకర్ కార్డియాలజిస్ట్, డా. సురేఖ, డా. విజ్ఞ, డా. శుభ, డా. అంచల్ మరియు నేత్ర వైద్య సహాయకులు హరికృష్ణలను జిల్లా కామారెడ్డి అదనపు ఎస్పి నరసింహ రెడ్డి, ఏఎస్పీ బి చైతన్య రెడ్డి ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కామారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ నరహరి, జిల్లాలోని మహిళా అధికారులు, మహిళా సిబ్బంది, ఆర్.ఎస్.ఐ లు మరియు డి.పి.ఓ మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీఎస్,యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 8 (జనం సాక్షి)**మహిళా హక్కులు ఎప్పుడైతే సంపూర్ణ స్థాయిలో అమలవుతాయో అప్పుడు దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్ స్పష్టం చేశారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్ ముఖ్య అతిథిగా హాజరై మహిళా హక్కులు ఎప్పుడైతే సంపూర్ణంగా అమలు అవుతాయో అప్పుడు దేశం కచ్చితంగా అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు.మరియు సమాజంలో భర్తలు అందరూ కూడా భార్యలను గౌరవించాలని వ్యక్తిగతంగా తనకు తాను పురుషులు మారాలని అలా మారినప్పుడే మహిళా హక్కులు పొందగలుగు తారని తెలిపారు.ఈ సందర్భంగా మహిళ శ్రామిక జిల్లా కన్వీనర్ రేణుక మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల ఎంత చదువుకున్న వివక్ష పోవడం లేదని వివక్ష పోవాలంటే చదువు, ఆర్థిక స్వాలంబన ఉంటే కొంత మారే అవకాశం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా సభ అధ్యక్షులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు మాట్లాడుతూ జ్యోతిబా, సావిత్రిబాయి పూలే ల నిరంతర కృషి వల్లనే భారత దేశంలో విద్య అనేది ప్రారంభమైందని, దాన్ని అనుసరించే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో స్త్రీవిద్యకు ఎక్కువగా ప్రాధాన్యతను ఇచ్చారని తెలిపారు. అదే విధంగా మహిళా హక్కుల కోసం తయారుచేసిన హిందూ కోడు బిల్లు కోసం అంబేద్కర్ తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి దేశంలోనే మొట్టమొదటి మహిళాహక్కుల కోసం రాజీనామా చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు.ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే బాలికల మీద వివక్ష చూపించకుండా చట్టాలు రావాలని బాలిక రక్షణ కోసమే ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. .టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు రూప్సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో ఉన్నప్పుడు ఎవరి హక్కులు వాళ్లకు అందుతాయని స్వార్థం ఉన్నప్పుడు ఒకరి హక్కులను ఇంకొకరు నాశనం చేస్తారని కాబట్టి సామాజిక బాధ్యత చాలా ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనిత రెడ్డి గురుకుల ప్రిన్సిపాల్, స్వప్న, ఇర్ఫాన్ బాను, గంగా జ్యోతి,సంధ్య,యశోద బాయి, రాణి, ,సునీత,,వసంత బాలయ్య, ఏసురత్నం పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పు తొడిగిన నిందితులకు చర్యలు తప్పవు

### కోరుట్ల కాంగ్రెస్

### ఇంచార్జ్ జువ్వాడి



**ఇబ్రహీంపట్నం, మార్చ్ 08,(జనం సాక్షి )**భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులకు కఠిన చర్యలు తప్పవని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆదివారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహనికి చెప్పులు తొడగడం క్షమించరాని చర్య అని, నిందితులు ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో తెలంగాణా ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధి విగ్రహాన్ని ఉద్యమకారులు ధ్వంసం చేసారని, స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఇటీవల బాగుచేయించామని, ఈ క్రమంలో ఎలాంటి చర్యలు చేపట్టడం అనైతిక చర్య అన్నారు. భారత దేశానికి వన్నె తెచ్చిన ప్రధాని రాజీవ్ గాంధీ అని, రాష్ట్రాన్ని ప్రగతిపతంలో నడిపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇలాంటి చర్యలను, నిందితులను ఉపేక్షించ మని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్, కాట్నపల్లి లో మహిళా సాధికారత అవగాహన కార్యక్రమం




**కరీంనగర్ టౌన్ మార్చ్ 8 ( జనం సాక్షి )**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కరీంనగర్ ఎన్ఎస్ఎస్ యూనిట్-2 మరియు యూనిట్-5 ఆధ్వర్యంలో మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మహిళా సాధికారత ర్యాలీ, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (SHG) మహిళలతో సమావేశం, మహిళల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం, గ్రామ మహిళలతో పరస్పర చర్చ వంటి కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం మహిళా సాధికారత అంశంపై సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా. మసరత్ ఆరోగ్యం మరియు వ్యక్తిగత శుభ్రత గురించి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు అవగాహన కల్పించారు. గ్రామీణ మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ద్వారా కుటుంబ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వివరించారు.యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ తరఫున డా. విజయ్ కుమార్ పాల్గొని ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వంటగ్యాస్ ధరల పెంపుపై సిపిఎం నిరసన

### ధరలు పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

### పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి




**కరీంనగర్ టౌన్ మార్చి 8 ( జనం సాక్షి )**కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోందని విమర్శిస్తూ, సిపిఎం (భారత కమ్యూనిస్ట్ పార్టీ - మార్క్సిస్ట్) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని తెలంగాణ చౌక్ వద్ద వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. కరీంనగర్ జిల్లా ప్రజలపై అదనంగా నెలకు మూడు కోట్ల భారం పడుతుందన్నారు. గృహ వినియోగ సిలిండర్ పై 65 రూపాయలు కమర్షియల్ సిలిండర్ పై 115 రూపాయలు పెంచడం మూలంగా సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. 2014 కు ముందు గ్యాస్ సిలిండర్ ధర 500 లోపు ఉంటే బిజెపి ప్రభుత్వం వచ్చిన 12 సంవత్సరాల కాలంలో వెయ్యికి చేరుకుందన్నారు. పెరిగిన ధరలు సామాన్య ప్రజలతోపాటు చిరు వ్యాపారులపై కూడా భారంగా మారిందన్నారు. గ్యాస్ బుకింగ్ వ్యవధిని పెంచడం కూడా సామాన్యులను ఇబ్బంది పెట్టినట్టే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం రాయితీ సొమ్ము రావడంలేదన్నారు. ఏ యుద్ధమైనా వినాశనానికే దారి తీస్తుందన్నారు. యుద్ధాలు జరిగితే ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారాలు పడే అవకాశం ఉందని, మోడీ ప్రభుత్వం మహిళా దినోత్సవం ముందు రోజు గ్యాస్ ధరలు పెంచి మహిళల ఆత్మ భూమేష్, అరవింద్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**రుద్రంగి మార్చి 8 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు.ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి సర్పంచ్ గండి నారాయణ, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, తర్రే లింగం, ఎర్రం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యతను చాటిన గాయత్రి విద్యాసంస్థల ఈఫ్తార్ వేడుక

### రంజాన్ మాసం పరిష్కరించుకొని గాయత్రి విద్యానికేతన్‌లో ముస్లిం విద్యార్థుల తల్లిదండ్రులకు , డిగ్రీ విద్యార్థులకు ఈఫ్తార్ విందు





**పెద్దపల్లి,మార్చి 08(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్‌లో ఆదివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు డిగ్రీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఈఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ అల్లంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజని దేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొన్నారు. పరస్పర స్నేహభావం, ఐక్యత మరియు మానవతా విలువలను ప్రతిబింబించేలా ఈ విందు కార్యక్రమం సంతోషోత్సాహాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు మత భేదాలను దాటి మనందరినీ ఒకటిగా కలిపే పవిత్ర సందర్భాలని తెలిపారు. కరస్పాండెంట్ రజని దేవి తల్లిదండ్రులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాఠశాల మరియు తల్లిదండ్రుల మధ్య బంధాన్ని మరింత బలపరచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

## మార్కెట్ స్థలాల రక్షణకు గొర్రెల కాపరుల సన్నద్ధం

- ఈ నెల 10న చర్చా వేదికను విజయవంతం చేయండి
- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్



**పెద్దపల్లి,మార్చి 08(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొర్రెలు,మేకల మార్కెట్ యార్డ్‌లో ఈ నెల 10న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మన మార్కెట్ స్థలాలు-మనమే కాపాడుకుందాం అనే నినాదంతో జరగనున్న ఈ కార్యక్రమ వివరాలను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్,జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. మార్కెట్ స్థలాల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా సాగే ఈ చర్చా వేదికకు జిల్లాలోని అన్ని మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు,సంఘం ప్రతినిధులు మరియు గొర్రెల కాపరులు భారీ సంఖ్యలో తరలివచ్చి,తమ అమూల్యమైన సూచనలు మరియు అభిప్రాయాలను పంచుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## యూట్యూబ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

### జిల్లా అధ్యక్షులుగా జైదేవ్



**పెద్దపల్లి,మార్చి 08(జనంసాక్షి) :** తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసిలేటి సదయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా బొడ్డుపల్లి రామ్మూర్తి, జిల్లా అధ్యక్షులుగా టాంక్ జై దేవ్ లడ్డు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోలి తిరుపతి, ఉపాధ్యక్షులుగా అడప మహేష్, వెన్నంపల్లి మల్లన్న, ప్రధాన కార్యదర్శిగా కంది సంపత్, కోశాధికారిగా పసిలేటి సదన్న, సంయుక్త కార్యదర్శులుగా ఆకుదారి వెంకటేష్, సలేంద్ర రాజయ్య, ప్రేమ్ సాగర్, గౌరవ సలహాదారుగా ఈర్ల రామన్న, ప్రచార కార్యదర్శిగా వడ్నాల తిరుపతి, కమిటీ సభ్యులుగా రంగు నాగ నిఖిల్, ముత్యాల తిరుపతి, గుర్రాల సంతోష్ నియామకమయ్యారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి సాగర్ రోడ్డులోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మంజులతో పాటు మహిళా ఉపాధ్యాయులతో కేక్ కట్ చేయించి శాలువాలతో వారిని సన్మానించారు.

## కుర్మ పల్లెలో ఘనంగా మహిళా దినోత్సవం




**పెద్దపల్లి,మార్చి 08(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం కురుమ పల్లె గ్రామంలో ఆదివారం జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ గొర్రె లక్ష్మి-రాయలింగు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పలువురు సర్పంచ్ లక్ష్మీనీ, మరియు మహిళా వార్డు సభ్యులను, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆడపిల్లలను ప్రతి తల్లిదండ్రి చిన్న చూపు చూడకుండా చదివించాలని వాళ్లు ఎంచుకున్న లక్ష్యం వరకు ఉన్నత విద్య అభ్యసించేవరకు ప్రతి తల్లిదండ్రి తోడుగా ఉండి వారి ఎదుగుదలకు సహకరించాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్ , ఎస్పీ స్థాయి వరకు ఉద్యోగాలు సంపాదిస్తు న్నారని గుర్తు చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఏ సమస్య అయినా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఉప సర్పంచ్ బీటి అశోక్, పాలకవర్గం, తదితరులు పాల్గొన్నారు..

## బిరుదు రాధాకృష్ణకు ఘన సన్మానం

**సుల్తానాబాద్,మార్చి 08(జనంసాక్షి) :** మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బిరుదు రాధాకృష్ణను ఆదివారం మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరు సమతా కుమార్ ఒకటో వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువత సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధాకృష్ణ చైర్పర్సన్ గా మున్సిపల్ మరింత అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుందని తమ ఆశాభావాలను వ్యక్తం చేశారు.






## యాదవ్ నగర్ సబ్ సెంటర్ ను సందర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,మార్చి 08(జనంసాక్షి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదివారం యాదవ నగర్ సబ్ సెంటర్ ను సందర్శించి సేవలపై అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్,ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ డాక్టర్ సింధుజ, ఎమ్మెల్ హెచ్ పి దివ్య, సూపర్వైజర్ రోజా, ఏఎన్ఎంలు సరస్వతి ,వినోద,శారద,ఆశా కార్యకర్తలు మరియమ్మ,రమా,స్వప్న,డి రమ,సుగుణ తోపాటు బండ మాధవి,తదితరులు

## మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

- ఏడవ వార్డులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయ రమణారావు!!




**సుల్తానాబాద్, మార్చి 08 (జనంసాక్షి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏడవ వార్డు యాదవ నగర్ లో కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు మహిళలు భారీ ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేశామని స్పష్టం చేశారు. మహిళలు స్వశక్తితో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందన్నారు. మహిళలు మరింత అభివృద్ధి చెందేందుకు రానున్న రోజులలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్, తొర్రి కొండ ప్రభాకర్, సిద్ధ తిరుపతి, అమిరిశెట్టి శ్రావణి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్,ఉట్ల రమ వరప్రసాద్, మాజీ సింగిల్ విండో చైర్మన్, శ్రీగిరి శ్రీనివాస్,అమిరిశెట్టి తిరుపతితో పాటు బండ మాధవి,తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సన్నద్ధం

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నిర్వహించిన 99 రోజుల సన్నహగ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మార్చి 08 (జనంసాక్షి) :** 99 రోజుల కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా యంత్రంగం అనే ఏర్పాట్లు చేసి పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 99 రోజుల ప్రోగ్రాం సన్నాహక కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో



సన్నద్ధంగా ఉందని అన్నారు. ప్రతి అధికారికి నిర్దిష్టంగా బాధ్యతలు అప్పగించామన్నారు.సర్పంచ్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమం నిర్వహించి 99 రోజుల కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల కార్యక్రమం తర్వాత ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించే దిశగా పెద్దపల్లి జిల్లాలో కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధన దిశగా పెద్దపెల్లి జిల్లాలో అవసరమైన చర్యలు మంత్రివర్యుల సూచనలు ఆదేశాల మేరకు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న హైదరాబాదులో విద్యుత్ ఆర్టిజన్ల మహాధర్నా

**పెద్దపల్లి,మార్చి 08 (జనంసాక్షి) :** తెలంగాణ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న హైదరాబాద్‌లోని ఎస్పీడీసీఎల్ మింట్ కాంపౌండ్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాలో ఆర్టిజన్ కార్మికులు, స్పాట్ బిల్లర్లు, హనుమాన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్దపల్లి జేఏసీ చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దాదాపు 23,000 మంది ఆర్టిజన్ కార్మికులుగా సేవలందిస్తున్నప్పటికీ, ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ నిబంధనలు ఉండటం ఏమాత్రం సరికాదని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏపీఎస్ రూల్స్, కన్వర్షన్ ఉత్తర్వులు జారీ చేయాలని, మిగిలిన పీస్‌రేట్, అన్ మాన్ కార్మికులకు తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఆర్టిజన్ కార్మికులందరూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# ఎచ్.పి.వి. వ్యాక్సిన్ వలన తీవ్రమైన దుష్ప్రభావాలు లేవు

## గర్భాశయ క్యాన్సర్ రాకుండా 14 సంవత్సరాల బాలికల కొరకు ఎచ్.పి.వి. వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**పెద్దపల్లి,మార్చి 08(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో ఆదివారం ( హెచ్ పి వి) వ్యాక్సినేషన్ స్థానిక శాసన సభ్యులు,విజయ రమణ రావు నూగిల్ల మల్లయ్య మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ముస్కాన్ నాజ్ నియర్ అలీ, కౌన్సిలర్ కొట్టే స్వరూప, ఇతర స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం మూడు నెలల వరకు వైద్య విధాన పరిషత్ పరిధిలో గల జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి నందు, సి.ఎచ్.సి. మంథని, సి.ఎచ్.సి.సుల్తానాబాద్, అదేవిదంగా జనరల్ ఆసుపత్రి రామగుండం యందు అన్ని పని దినాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వ్యాక్సిన్ ను 14 ఏళ్ల వయసు గల బాలికలకు అందించబడుతుందనీ తెలిపారు. 14 సంవత్సరాల బాలికలు ఏజ్ ప్రూఫ్ కొరకు ఏదైనా ఐ డి కార్డ్ మరియు పేరెంట్స్ ను తీసుకుని రావాలి.ఈ వ్యాక్సిన్ ను ఖాళీ కడుపుతో వేయించుకోకూడదు కావున ఏదైనా భుజించి రావలెను.ఈ సందర్భంగా శాసన సభ్యులు విజయ రమణ రావుమాట్లాడుతూ మహిళా దినోత్సవము రోజున మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వాక్సినేషన్ కార్యక్రమంను 14 ఏండ్ల బాలికలు వేయించుకొని సద్వినియోగం చేసు కావాలని కోరారు. మన జిల్లా లో సుమారు 7602 బాలికలు ఉన్నారు, వారందరికీ వ్యాక్సిన్ అందించ బడుతుంది అని అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్



మరియు డి.సి.ఎచ్.ఎస్ డా. శ్రీధర్ మాట్లాడుతూ హెచ్. పి. వి అనేది హ్యూమన్ పాపిలోమా వైరస్ ద్వారా సోకే గర్భాశయ క్యాన్సర్ కు ముఖ్య కారణం. దీనివలన భారతీయ మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్.ఈ తీవ్రతను తగ్గించుటకు హెచ్ పి వీ వ్యాక్సిన్ ను ఇవ్వడం జరుగుతుంది. ఇది కొత్త వ్యాక్సిన్ కాదు కావున భయపడవలసిన అవసరం లేదు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్ల కు పైగా ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. ఈ వ్యాక్సిన్ వలన తీవ్రమైన దుష్ప్రభావాలు లేవు. అన్ని వ్యాక్సిన్ ల లాగానే తేలిక పాటు తాత్కాలికమైన దుష్ప్రభావాలు అరుదుగా సంభవించవచ్చు. ఈ టీకా వల్ల వ్యంధత్వం. గర్భస్రావం మరియు మరియు పుట్టుకతో వచ్చే లోపాలకు కారణం అవుతుందనేది అపోహ మాత్రమే, ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవు.ఈ వ్యాక్సిన్ 2006వ సంవత్సరంలో వాడకం ప్రారంభమైంది. ఈ టీకా కొన్ని అధ్యయనాల ప్రకారం 93-100 శాతం సామర్థ్యం తో పని చేస్తుంది. రుతుస్రావం ఉన్నప్పటికిని ఈ టీకా వేయించు కోవచ్చును. భారత ప్రభుత్వం అందించే క్వాడ్రి వాలెంట్ ఎచ్ పి వి టీకా యొక్క ఒకే మోతాదు ప్రభావంత మైనది. ఎచ్. పి. వి. సంక్రమణకు వ్యతిరేకంగా పని చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నూగిల్ల మల్లయ్య మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ముస్కాన్ నాజ్ నియర్ అలీ, కౌన్సిలర్ కొట్టే స్వరూప, ఇతర కౌన్సిలర్ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, టి. వి.వి.పీ. ఆసుపత్రుల హెడ్ క్వార్టర్స్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ప్రోగ్రాం అధికారులు డా. బి. కిరణ్ కుమార్, డా. బి శ్రీరాములు, డా. కె. వి. సుధాకర్ రెడ్డి,స్థానిక ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన కార్యక్రమం

**పెద్దపల్లి,మార్చి 08(జనంసాక్షి) :** రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ కమిటీ పిలుపుమేరకు శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏజెన్సీలను వెంటనే రద్దుచేసి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్రంలో జిల్లాలో తొలగించిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని 9 నెలలు కావస్తున్న, జీతాలు అందించలేదు కావున వెంటనే రెన్యువల్ చేస్తూ జీతాలు చెల్లించాలని మరియు చనిపోయిన ఉద్యోగులకు 20 లక్షలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షులు బొడ శివకుమార్( జే ఎ సి) సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన జర్నలిస్టు కలవేన రాజేందర్ కు 10వేల ఆర్థిక సాయం

### మానవత్వం చాటుకున్న పెద్దపల్లి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్



**పెద్దపల్లి,మార్చి 08(జనంసాక్షి) :** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న పెద్దపల్లి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్-రజిని. మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. పెద్దపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కలవేన రాజేందర్ గత కొంతకాలంగా పక్షవాతం పడి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.రాజేందర్ తొలుత పక్షవాతంతో ఆసుపత్రిలో చేరిన సమయంలోనే విషయం తెలుసుకున్న అల్లంకి శ్రీనివాస్ వెంటనే స్పందించి, అప్పట్లోనే రూ.5వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.అయితే ప్రస్తుతం రాజేందర్ ఆరోగ్యం మరింత క్షీణించి,అచేతన స్థితిలోకి చేరుకోవడంతో ఆయన దీనస్థితిని చూసి చలించిన అల్లంకి శ్రీనివాస్ తాజాగా మరోసారి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.తక్షణ సాయం కింద మరో 10వేల రూపాయల నగదును అందజేసి ఆ కుటుంబానికి కొండంత భరోసా కల్పించారు.కష్టకాలంలో ఉన్న తోటి మనిషిని ఆదుకోవడానికి రెండు విడతలుగా ఆర్థిక తోడ్పాటునందించిన అల్లంకి శ్రీనివాస్ చొరవను స్థానిక జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందించారు.ఒక సామాన్యుడి కష్టాన్ని గుర్తించి, మానవత్వంతో స్పందించినందుకు జర్నలిస్టులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ సేవలో నిరంతరం ముందుండే అల్లంకి శ్రీనివాస్ ఉదారతపై స్థానికులు మరియు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తన వంతు సాయంతో ఆ కుటుంబానికి అండగా నిలిచిన శ్రీనివాస్ కు రాజేందర్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ ధన్యవాదాలు తెలిపారు.

## గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన (డిఐఓ) డి కల్పన




**పెద్దపల్లి,మార్చి 08 (జనంసాక్షి) :** పెద్దపల్లి గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు (డి ఐ ఓ) డి కల్పన మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజమని, టాస్క్ రీజనల్ ఆఫీసర్ కౌసల్య, డి డబ్ల్యు ఓ శ్యామల , గాయత్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహిళల సాధికారత, సమాజంలో మహిళల పాత్ర గురించి ప్రేరణత్మకంగా ఉపన్యసించారు. అనంతరం విద్యార్థినిలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మహిళల ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి డి .కల్పన ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల నిర్వహణ మహిళల సాధనలను ప్రశంసిస్తూ విద్యార్థి విద్యార్థులను అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మరియు వారి సతీమణి అల్లెంకి రజనీ దేవి కలిసి ముఖ్య అతిథులను మరియు కళాశాల మహిళా ఉపాధ్యాయురాళ్ళను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే .రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## సుందరగిరిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చిగురుమామిడి మార్చి8 (జనంసాక్షి):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఆదివారం మహిళా దినోత్సవంను పురస్కరించుకొని సుందరగిరి గ్రామపంచాయతీలో సర్పంచ్ జంగా శిరీష రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు అందరితో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళ అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, సీ.ఏ లు,మహిళ సంఘ అధ్యక్ష,కార్యదర్శులను,మహిళ వార్డు సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి మహిళా అని కీర్తించారు.నేటి కాలంలో మహిళలు విద్య,వైద్యం,రాజకీయాలు,క్రీడలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారు.ఒక మహిళ చదువుకున్న విద్యా వంతురాలు అయితే కుటుంబం మొత్తం కూడా ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. అందుకే మహిళలకు సమాన హక్కులు,గౌరవం, అవకా శాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లుకై పోరాడాలి

## ○ 40 కులాలను ఓబిసిలో చేర్చాలి ○ ఎంపీ వంశీకృష్ణకు బీసీ జేఏసీ వినతి



**పెద్దపల్లి, మార్చి 08 (జనంసాక్షి) :** ఈనెల 16 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా బిల్లు ప్రవేశ పెట్టేలా కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ ఎంపీని కోరారు. ఈమేరకు శు క్రవారం హైదారాబాద్ లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ విధ్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా పద్ధతి ప్రకారం బిసిలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు దక్కాల్సిందేనన్నారు. ఆదిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా కాంగ్రెస్ ఎంపీలు చొరవ చూపాలని కోరారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అవసరమైతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రైవేట్ బిల్లు పెడతామని ఇటీవల హైదారాబాద్ లో చెప్పారని ఆదిశగా కృషి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన బీసీ కులాలను కేంద్ర ప్రభుత్వం కూడా ఓబీసీ జాబితాలో చేర్చేలా ఒత్తిడి పెంచేలా పార్లమెంట్లో ప్రస్తావించాలని ఎంపీని కోరారు. తెలంగాణలో 130 కులాలను రాష్ట్ర ప్రభుత్వం బీసీలుగా గుర్తించగా అందులో 90 కులాలు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఓబీసీ కేటగిరీలో ఉన్నాయన్నారు. మిగిలిన 40 కులాలు మాత్రం ఓబీసీ కేటగిరీలో లేకపోవడంతో తీవ్ర గందరగోళం నెలకొందని ఎంపీకి వివరించారు. ఈ 40 కులాలను ఓబీసీలో చేర్చాలని సతీష్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## కే ప్రమోద్ కుమార్ (జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి)

**పెద్దపల్లి,మార్చి 08(జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 100 రోజుల కార్యక్రమం లో భాగంగా 6.3.2026 నుండి ఆరోగ్య శాఖ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు రోజు ఒక ఆరోగ్య కేంద్రములో నిర్వహించు చున్నాము అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ అన్నారు.ఇందులో గైనకాలజీ, పీడియాట్రీక్, ఆర్థోపెడిక్, ఆప్తల్మోలజి, జనరల్ మెడిసిన్ మరియు డెంటల్ స్పెషలిస్ట్ సేవలు అందించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లోని స్పెషలిస్ట్ సేవలను సమీప ఆరోగ్య కేంద్రం లో నిర్వహించినపుడు ప్రజలు సద్వినియోగం చేసు కావాలని కోరారు.స్పెషలిస్ట్ ఆరోగ్య శిబిరాల షెడ్యూల్ ఇదీలి :- మార్చ్ 6న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాఘవాపూర్, 7న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓదల మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడ్డగుంటపల్లి, 9న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్లురు, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్నూర్, 10న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జనగాం మరియు పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 5-ఇన్ఇంక్లిన్, 11న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు , మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్మీపూర్, 12న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దపల్లి, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం , 13న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరాంపూర్, 14న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంతర్గం, 16న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాసంతానగర్,17న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బేగంపేట్, 18న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎలిగేడు, 20న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గద్దలపల్లి, 23న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



గర్రెపల్లి, 24న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూలపల్లి, 25న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కామాన్పుర్, 26న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొలనూర్, 28న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూనారం, 30న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడారం, 31న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముత్తారం లో జరుగుతాయని తెలిపారు.



## బోధన్ ఆర్టీసీ డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**బోధన్, మార్చి 8 (జనంసాక్షి) :** బోధన్ ఆర్టీసీ డిపోలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను డిపో మేనేజర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బోధన్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహించే మహిళా కండక్టర్లకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు ఆటలను నిర్వహించడంతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సారిక మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మహిళా శక్తితో అన్నీ సాధ్యమవుతాయని, మహిళలు తాము విధులు నిర్వహించే రంగాలలో ధైర్యంగా విధులు నిర్వహించాలని డాక్టర్ సారిక కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్, ఎంఎఫ్, ఎస్టీఐ, ఏడీసీలు, మహిళలు పాల్గొన్నారు.

## శాయంపేట గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, మార్చి 8 (జనంసాక్షి):** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం సర్పంచ్ మడికొండ సురేందర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యదర్శి ఝాన్సీ, మహిళ వార్డు సభ్యురాళ్లు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామ మహిళలను శాల్వలతో సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉదయశ్రీ,,వార్డు సభ్యులు మౌనిక, స్వర్ణలత, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఇటీక కార్మికుడు మృతి



**ముస్తాబాద్ మార్చి 8 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పోతుగల్ గ్రామంలోని ఇటుక బట్టీలో పనిచేస్తున్న లోహ నందకుమార్, తనతో పాటు మరో ముగ్గురు కూలీలతో కలిసి ఐచర్ ట్రాక్టర్లో ఇటుకలను లోడ్ చేసుకుని చిప్పలపల్లి గ్రామంలో అన్లోడ్ చేసేందుకు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి వస్తుండగా, రాత్రి 9:30 గంటల సమయంలో పోతుగల్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకోగానే డ్రైవింగ్ చేస్తున్న నందకుమార్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నందకుమార్కు తీవ్ర గాయాలు కాగా, అతనితో ఉన్న మరో కూలీకి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 వాహనంలో వారిని చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరీక్షించిన వైద్యులు నందకుమార్ అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడు ఇటుక బట్టీలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడని, అతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతిని తండ్రి ధనర్జలూహ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపనట్టినట్టు ఎస్సై గణేష్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నాం

❑తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా అంబటి జోజి రెడ్డి కొనసాగుతారు
❑2026 జనవరి 10న కోల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని అధికారికంగా ఆమోదించాం
❑కేంద్ర కమిటీ నిర్ణయాలను ధిక్కరిస్తే చర్యలు తప్పవు ❑ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవ రాజన్

**కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనంసాక్షి) :** అంబటి జోజి రెడ్డి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ కన్వీనర్‌గా కొనసాగుతారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కేంద్ర కమిటీ, పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకత్వం పై ప్రచారం చేస్తున్న తప్పుడు, ఆధారరహిత, తప్పుదోవ పట్టించే వార్తలను తీవ్రంగా ఆ పార్టీ సెంటర్ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ ఆదివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులోని శనివారం రోజున ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు చేస్తున్న నకిలీ వార్తలు ప్రచారాన్ని దేవరాజన్ తీవ్రంగా ఖండించారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కేంద్ర కమిటీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా కామ్రేడ్ అంబటి జోజి రెడ్డి కొనసాగుతారని స్పష్టంగా తెలియజేస్తున్నమని అన్నారు. దీనికి విరుద్ధంగా వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం, కల్పితం రాజకీయ ఉద్దేశ్యాలతో ప్రచారం చేయబడుతున్నవే, పార్టీ కార్యకర్తలు మద్దతుదారులలో గందరగోళం సృష్టించడానికి కావాలని ఇవి ప్రచారం చేస్తున్నారని అన్నారు. కామ్రేడ్ బండ సురేందర్ రెడ్డి అకాల మరణం అనంతరం, 2025 డిసెంబర్ 4న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశం జరిగిందని అన్నారు. ఈ సమావేశానికి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సమక్షంలో కామ్రేడ్ అంబటి జోజి రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా ఎన్నుకున్నారని తెలిపారు. అనంతరం ఈ నిర్ణయాన్ని 2026 జనవరి 10న కోల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో అధికారికంగా ఆమోదించారు. అందువల్ల పార్టీ తదుపరి రాష్ట్ర మహాసభ జరిగే వరకు, పార్టీ రాజ్యాంగం ప్రకారం కొత్త రాష్ట్ర కమిటీ ఎన్నికయ్యే దాకా కామ్రేడ్ అంబటి జోజి రెడ్డి రాష్ట్ర కన్వీనర్‌గా కొనసాగుతారు. ఇదిలా ఉండగా, కామ్రేడ్ జావేద్ లతీఫ్ కామ్రేడ్ కొండ దయానంద్ అనధికారికంగా సమావేశాలు నిర్వహిస్తూ, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా విభేదాలు, వర్గ పోరాటాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని కేంద్ర కమిటీ తీవ్రంగా గమనించింది. ఈ నేపథ్యంలో, వారి ప్రవర్తనపై వివరణ కోరుతూ వారికి షో-కాజ్ నోటీసులు జారీ చేయబడినాయి. వారి చర్యలు తీవ్ర క్రమశిక్షణా ఉల్లంఘనగా, పార్టీ వ్యతిరేక చర్యలుగా పరిగణించబడుతున్నాయని, పార్టీ సమిష్టి నిర్ణయాలను దెబ్బతీయడం, సమాంతర నిర్మాణాలు సృష్టించడం లేదా పార్టీ ఐక్యతను బలహీనపరిచే ఏ చర్యలైనా పార్టీ రాజ్యాంగం ప్రకారం కఠిన శాసన చర్యలకు దారి తీస్తాయని కేంద్ర కమిటీ అన్ని సభ్యులకు హెచ్చరిస్తోంది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌కు నేతాజీ సుభాష్ చంద్రబోస్ (సుభాషిజం) రాజకీయ తత్వశాస్త్రంపై ఆధారపడి ఉన్న గొప్ప సంస్థాగత క్రమశిక్షణ,సిద్ధాంతపరమైన వారసత్వం ఉంది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ ఐక్యత, సమగ్రత, ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఎవరికీ అనుమతి లేదు. కాబట్టి తెలంగాణలోని పార్టీ సభ్యులు, నాయకులు, మద్దతుదారులు ప్రచారం చేస్తున్న తప్పుడు వార్తలను పట్టించుకోకుండా పార్టీ సంస్థను బలోపేతం చేయడానికి, రాష్ట్రంలో పార్టీ రాజకీయ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి కామ్రేడ్ అంబటి జోజి రెడ్డి కి పూర్తి సహకారం అందించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ కోరారు.




## నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం

**ముత్తారం మార్చి 08 (జనంసాక్షి)** ముత్తారం మండలంలోని మైనార్టీల సంక్షేమం,మసీదుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా ఆదివారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మండలంలోని పలు గ్రామాల మైనార్టీల సంక్షేమ అభివృద్ధి కోసం 70 లక్షల రూపాయల నిధులు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు చోరువతో మండల మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. గ్రామాల వారిగా నిధులు మంజూరు చేయడం పట్ల మైనార్టీ సోదరులు తరుపున హర్షం వ్యక్తం చేశారు. మండల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి మంత్రి శ్రీధర్ బాబు అని అన్నారు.



## ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చిన వార్డు మెంబర్

**రుద్రంగి మార్చి 8 (జనంసాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం దసరా నాయక్ తండ లోని 16 వ వార్డు లో రోడ్డు పక్కన ప్రమాద కరంగా భావి ఉండడం తో స్థానిక వార్డు మెంబర్ లావుడియా సత్యం నాయక్ ఇటీవల బోర్ బావిని పూడ్చి వేయటం తో పాటు గుంతలుగా ఉన్న రోడ్డు కు మట్టి పోసి చదును చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు లావుడియా సత్యం నాయక్ మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తన వార్డులో రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న బావిని పూడ్చి ప్రమాదాలు జరగకుండా మొరం పోసి గుంతలను సదులు చేసినట్లు తెలిపారు.



## ఘనంగా కళదార స్కూల్ 2వ వర్షకోత్సవం

**కథలాపూర్, మార్చి 8 (జనం సాక్షి):** కథలాపూర్ మండల కేంద్రంలోని శనివారం సాయంత్రం కళాధర స్కూల్ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది స్కూల్ ప్రారంభించిన రెండో సంవత్సరంలోనే మండలంలో మంచి ఉత్తమ స్కూల్ గా తక్కువ సమయంలో పేరొందింది స్కూల్ చైర్మన్ గడ్డం భూమారెడ్డి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల పిల్లల యొక్క టాలెంట్ తో వారి తల్లిదండ్రుల ఆశయాలని మా ఉపాధ్యాయ బృందం నెరవేరుస్తూ తక్కువ సమయంలో మీ ముందు మంచి పిల్లల భవిష్యత్తును కోరుకునే లాగా మా కళాశాల స్కూల్ ఎప్పుడు మీ ముందు ఉంటుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ గా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తులా ఉమా, డైరెక్టర్ దివాకర్ రెడ్డి సర్పంచులు భూమయ్య మహేందర్ రెడ్డి న్యావనంది శేఖర్ మండలంలోని మరియు సర్పంచులు ఉప సర్పంచ్లు పలు హోదాలో ఉన్న నాయకులు పిల్లల తల్లిదండ్రులు ప్రిన్సిపల్ కమలాకర్ ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.







## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

○ కుటుంబాల అభివృద్ధిలో మహిళల పాత్రే కీలకం
○ సర్పంచ్ మల్లు గారి పద్మ

**గంభీరావుపేట మార్చి 08(జనంసాక్షి):** మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే ఆ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ మల్లు గారి పద్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతూ మహిళలు పిల్లల చదువులతో పాటు కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసే విధంగా మహిళలు ముందుండాలి అప్పుడే ఆ కుటుంబాల ఆర్థికంగా ఎదుగుతాయన్నారు.



## నీళ్ళులేక చేపలు మృతి చెందుతున్నాయి

**వీణవంక మార్చి 8 (జనంసాక్షి)** వీణవంక పెద్ద చెరువులో నీళ్ళులేక చేపలు మృతి చెందుతున్నాయని వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వీణవంక పెద్ద చెరువులో సరిపడా నీళ్ళు లేక వేసవికాలం రావడంతో చేపలు మృతి చెందుతున్నాయని గత మూడు సంవత్సరాలుగా ఇరిగేషన్ అధికారులకు ఎన్నో సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని,నీటిని అక్రమంగా తరలించడం వలన చేపలు చనిపోతున్నాయని అన్నారు. గత నాలుగు రోజులుగా ఎండల తీవ్రత ఎక్కవ ఉండటంతో చేపలు చనిపోతున్నాయని, ఆ చెరువుపై ఆధారపడి 300 ల మత్స్యకార్మిక కుటుంబాలు ఉన్నాయని,వారి బతుకులు రోడ్డున పడకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ నీటి దోపిడీని అరికట్టడంతో పాటు పై నుండి నీటిని తెప్పిస్తే చేపలు బతికే అవకాశం ఉందని,అధికారులు చొరవ తీసుకొని నీటిని తెప్పించాలని కోరారు. లేని యెడల 300 ల మత్స్యకార్మిక కుటుంబాలు రోడ్డుపై బైఠాయించి,ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక సొసైటీ అధ్యక్షులు మోటం వెంకటేశ్, ప్రధానకార్యదర్శి రాయిశెట్టి కుమారస్వామి,డైరెక్టర్లు చుక్కల రవీందర్,రాయిశెట్టి రవి,రాము,ఓదెలు, సభ్యులు రాయిశెట్టి సంపత్,గుర్రం కొముం య్య, సదానందం,రమేష్, మోహన్, సమ్మయ్య, శ్రీనివాస్,మొగిలి, వెంకటేశ్వర్లు, రాజయ్య,సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర కీలకం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళా వార్డ్ మెంబర్లకు సన్మానం

**గంభీరావుపేట మార్చి 08(జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదర్శ మునురుకాపు యువజన సభ్యులు మండలంలో గెలిచిన మహిళ వార్డ్ మెంబర్లకు, అక్క పెల్లి లతా, అక్క పెల్లి శిరీష, వరలక్ష్మి లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, వారు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర కీలకమని చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చునని సమాజ సేవలోనూ మహిళలు ముఖ్య భూమిక పోషిస్తున్నారని మహిళల కృషి త్యాగాలు ఎంతో గొప్ప వని తెలిపారు వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో, అధ్యక్షుడు అక్క పెల్లి బాలయ్య, దేశెట్టి శేఖర్, చిట్టెంపల్లి రాజు, పల్లె శ్రీనివాస్, సిరిపురం అంజయ్య,మేళ్ల శ్రావణ్, పల్లె రాజు, జిల్లాల మహేందర్, మున్నూరు కాపు యువజన సభ్యులు పాల్గొన్నారు.





## బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ!!

### హాజరైన ఎమ్మెల్యే విజయరమణారావు

**సుల్తానాబాద్,మార్చి 08(జనంసాక్షి) :**



ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరుకాగా, రాధాకృష్ణ ముందుగా దివంగత తండ్రి బిరుదు రాజమల్లు విగ్రహానికి ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి పూలమాలలు వేసిన అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో బాధ్యతలను తీసుకున్నారు. వేద బ్రాహ్మనోత్తముల మంత్రోచ్ఛారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలను చేపట్టారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ నాగిళ్ల మల్లయ్య ,మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పుష్పలత ,మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు ,రమేష్ తో పాటు కౌన్సిలర్లు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రతిభకు వేదికైన పీఎం శ్రీ క్రీడా పోటీలు



**సుల్తానాబాద్,మార్చి 08(జనంసాక్షి)**

: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా స్థాయి పీఎం బాల బాలికల క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా ఏఎంఓ డాక్టర్ పి.ఎం. షేక్, జిల్లా డీవైఎస్ఓ అక్కపాక సురేష్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 13 పాఠశాలల నుంచి వచ్చిన బాలబాలికలు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడంతో క్రీడా మైదానం సందడిగా మారింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు అతిథులు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేట ఉపాధ్యక్షురాలు శోభారాణి, జిల్లా పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**సుల్తానాబాద్,మార్చి 08(జనంసాక్షి) :**

నేడు మండలంలోని ఐత్ రాజు పల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత నిద్ర, వైద్య చికిత్స శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు సర్పంచ్ ధీ కొండ భూమేష్ తెలిపారు. ఈ గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరంలో లయన్స్ ఐ రేకుర్తి కంటి ఆసుపత్రి డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి, కంటి చూపులో లోపాలు ఉన్న వారిని గుర్తించడం జరుగుతుందని, కంటిలో శుక్లాలు ఉంటే అవసరం ఉన్నచో రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సు ద్వారా ఉచితంగా తీసుకువెళ్లి, ఉచితంగా ఆపరేషన్ కూడా చేయించడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఇట్టి సదవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని విజయవంతం చేయాలని జూపల్లి తిరుమలరావు ,దీకొండ భూమేష్, ఎర్రబెల్లి సుధీర్‌రావు,తమ్మన వేణి సతీష్ కోరారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**గోదావరిఖని, జనంసాక్షి :**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కౌన్సెలర్లు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సమన్వయకర్త డాక్టర్ జి.సుబ్బారావు, గడ్డం శ్యామ్‌కుమార్, కాంపెల్లి సతీష్, జెట్టి రాము, సుద్దాల శ్రీనివాస్, సాగర్, నరేష్, రాజు పాల్గొనగా, రాధిక, శ్రవంతి, సమత, సుమలత, అరుణ, నాగమణిని సన్మానించారు.

## మహిళా పోలీస్ సిబ్బందికి సన్మానం

గోదావరిఖని, జనంసాక్షి :

స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పోలీస్ అధికారి, సిబ్బందిని గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా పోలీస్ సిబ్బందికి షిల్డ్,గిఫ్ట్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, క్రైమ్‌పార్టీ పోలీసులు కాటారం రమేశ్, ప్రవీణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్స్‌లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

### స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు పర్యవేక్షిస్తున్న మేయర్



**గోదావరిఖని, జనంసాక్షి :**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపు నిచ్చారు. ఆదివారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహణను ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్స్‌లో పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తి గత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ప్రతి పౌరుడి భాద్యతని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని స్థానిక శాసన సభ్యులు కృత నిశ్చయంతో ఉన్నందున విధుల పట్ల అలసత్వం ప్రదర్శించకుండా సానిటేషన్ డ్రైవ్ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. చెత్త బయట పడ వేయకుండా పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని మెప్మా ఆర్ పి లు ఇంటింటా ప్రచారం నిర్వహించాలని అన్నారు. కరపత్రాలు,పోస్టర్ల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అయినప్పటికీ వినకుండా చెత్త బయట పడవేసే వారికి రూ 500/- జరిమానా విధించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆద్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డశీపర్ ప్లేసర్, కంపోస్ట్ తయారీ యంత్రాలు మరమ్మత్తులు లేక నిరుపయోగంగా పడి ఉన్నాయని వాటిని వెంటనే ఉపయోగంలోకి తీసుకు వచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు కంపోస్ట్ యార్డ్ పునరుద్దరించి తడి చెత్తను రీసైకిలింగ్ చేసి మొక్కల పెంపకానికి పనికివచ్చే ఎరువుగా రైతులకు ఉపయోగపడేలా వాణిజ్యపరశీగా ఉత్పత్తి చేసే ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు. రెండవ డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్ డంపింగ్ యార్డ్ లో నిర్మాణ దశలో ఉన్నందున సాధ్యమైనశీత త్వరగా పూర్తి చేసి నగరంలో సేకరించే చెత్తలో 80శాతానికి పైగా రీసైకిలింగ్ చేసే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర, టిపిఎస్ నవీన్, ఎఇలు జమీల్, మీర్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, వార్డు అధికారులు,మెప్మా సిఓ శ్వేత, ఆర్‌పిలు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి ఎమ్మెల్యే కూనంనేని

- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలి..
- బొగ్గు ఉత్పత్తి..కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలి..
- దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

-సింగరేణి సీ అండ్ ఎండీ బుద్ధ ప్రకాష్‌జ్యోతిని కోరిన శాసనసభ్యులు 'కూనంనేని'..

**గోదావరిఖని, జనంసాక్షి :**

సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెంలో జరిగిన సి అండ్ ఎండీ పర్యటనలో భాగంగా సింగరేణి ప్రధాన కార్యాలయం లో ఆయనను కోరారు. ముఖ్యంగా కొత్త కోల్‌బ్లాకుల సాధనకు,కార్మికుడికి స్వంత ఇంటి పథకాన్ని అమలుచేసి,ప్రతి కార్మికుడికి 30లక్షల వడ్డీలేని రుణం ఇవ్వాలని కోరారు,అదేవిధంగా పెర్క్స్ పై ఇన్‌కంటాక్స్ యాజమాన్యమే చెల్లించాలి,మరియు అనారోగ్యం వల్ల కార్మికులు చాలా మంది మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు మెడికల్ బోర్డుకు పిలువ కుండా కాలయాపన చేస్తూ కార్మికుల ను యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తుంది అని, కాబట్టి ఏసిబి విచారణతో సంబంధం లేకుండా పాత పద్ధతిలో మెడికల్ బోర్డు నిర్వహించాలని, మారుపేర్లు ఉన్న ఉద్యోగుల డిపెండెంట్ల సమస్యలను పరిష్కరించాలని, కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంచాలని కోరారు,అదేవిధంగా నూతనంగా ఏర్పడ్డ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతులకు, చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కొత్తగూడెం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.